శ్రీ వినాయక వ్రతకల్పము

శ్రీ రత్నగర్భ గణపతి, శృంగేరి

శ్రీ గణేశాయనమః

ప్రతి సంవత్సరమూ, వినాయక వ్రతము చేయు సందర్భమున, శ్యమంతకోపాఖ్యానమును విపులముగా చదువుకొనుట కనుకూలముగా వ్రాసి యిమ్మని బ్రహ్మశ్రీ **చాగంటి కోటేశ్వరరావు** గారిని కోరి, భక్తులందరి ప్రయోజనము కొరకీ చిన్ని పొత్తము అందింపబడుచున్నది.

శ్రీ గురువాణి
సభ్య మండలి

గణేశపఞ్చరత్నమ్

ముదా కరాత్తమోదకం సదా విముక్తిసాధకం
కలాధరావతంసకం విలాసిలోకరక్షకమ్ ।
అనాయకైకనాయకం వినాశితేభదైత్యకం
నతాశుభాశునాశకం నమామి తం వినాయకమ్ ॥

నతేతరాతిభీకరం నవోదితార్కభాస్వరం
నమత్సురారినిర్జరం నతాధికాపదుద్ధరం ।
సురేశ్వరం నిధీశ్వరం గజేశ్వరం గణేశ్వరం
మహేశ్వరం తమాశ్రయే పరాత్పరం నిరన్తరమ్ ॥

సమస్తలోక శంకరం నిరస్తదైత్యకుంజరం
దరేతరోదరం వరం వరేభవక్త్రమక్షరమ్ ।
కృపాకరం క్షమాకరం ముదాకరం యశస్కరం
మనస్కరం నమస్కృతాం నమస్కరోమి భాస్వరమ్ ॥

అకిఞ్చనార్తిమార్జనం చిరంతనోక్తి భాజనం
పురారి పూర్వనన్దనం సురారిగర్వ చర్వణమ్ ।
ప్రపంచనాశభీషణం ధనఞ్జయాది భూషణం
కపోలదానవారణం భజే పురాణవారణమ్ ॥

నితాన్తకాన్తదన్తకాన్తిమన్తకాన్తకాత్మజం
అచిన్త్యరూపమన్త్యహీనమన్తరాయకృన్తనమ్ ।
హృదన్తరే నిరన్తరం వసన్తమేవ యోగినాం
తమేకదన్తమేవ తం విచిన్తయామి సన్తతమ్ ॥

మహాగణేశపఞ్చరత్నమాదరేణయోఽన్వహం
ప్రజల్పతి ప్రభాతకే హృదిస్మరన్గణేశ్వరమ్ ।
అరోగతామదోషతాం సుసాహితీం సుపుత్రతాం
సమాహితాయురష్టభూతిమభ్యుపైతిసోఽచిరాత్ ॥

శ్రీ మహా గణాధిపతయేనమః

శ్రీ వరసిద్ధి వినాయక వ్రతకల్ప ప్రారంభః

స్నానముచేసి భస్మముధరించి అనుష్ఠానము దీర్చుకొని పూజా ద్రవ్యముల సిద్ధ పరచుకొని దీపము వెలిగించి చేతులు జోడించి వినాయకుని ప్రార్థించవలెను.

వినాయక ప్రార్థన

గీ॥ అగజానన పద్మార్కం
గజానన మహర్నిశం
అనేకదంతం భక్తానా
మేకదంత ముపాస్మహే

అయం ముహూర్త స్సుముహూర్తో
స్వితిభవంతో మహంతోను గృహ్ణంతు.

పార్వతీ పరమేశ్వర ప్రార్థన

శ్లో॥ యశ్శివోనామ రూపాభ్యాం
యాదేవీ సర్వమంగళా
తయోస్సం స్మరణాత్పుంసాం
సర్వతో జయ మంగళం ॥

శుక్లాంబర ధరం విష్ణుం
శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయే
త్సర్వ విఘ్నోపశాంతయే॥

తదేవ లగ్నం సుదినంతదేవ
తారాబలం చంద్రబలం తదేవ
విద్యాబలం దైవబలం తదేవ
గౌరీపతే తేంఘ్రియుగం స్మరామి॥

స్మృతే సకల కల్యాణ
భాజనం యత్రజాయతే
పురుషస్త మజం నిత్యం
వ్రజామి శరణం శివం ॥

సర్వదా సర్వ కార్యేషు
నాస్తి తేషా మమజ్గలమ్
యేషాం హృదిస్థో భగవాన్
మంగళాయతనం శివః॥

లాభస్తే షాం జయస్తే షాం
కుతస్తేషాం పరాభవః
యేషా మిందు నిభాకారో
హృదయస్థో మహేశ్వరః॥

ఆపదా మపహర్తారం
దాతారం సర్వ సంపదాం
లోకాభిరామం శ్రీరామం
భూయోభూయో నమామ్యహం॥

సర్వమంగళ మాంగళ్యే
శివే సర్వార్థ సాధకే
శరణ్యే త్ర్యంబకేదేవి
నారాయణి నమోస్తుతే ॥

దేవతాది నమస్కారః

ఉమా, మహేశ్వరాభ్యాం నమః। తద్వామభాగస్థిత లక్ష్మీనారాయణాభ్యాం నమః। తద్దక్షిణ భాగస్థిత వాణీ హిరణ్యగర్భాభ్యాం నమః। తత్పురోభాగ స్థితశచీపురందరాభ్యాం నమః। అరున్ధతీ వసిష్ఠా భ్యాంనమః। సర్వేభ్యో మహాజనేభ్యో నమః ॥

ఆచమనం

ఓం కేశవాయస్వాహా, ఓం నారాయణాయస్వాహా, ఓం మాధవాయ స్వాహా, గోవిందాయనమః, విష్ణవే నమః, మధుసూదనాయ నమః, త్రివిక్రమాయ నమః, వామనాయనమః, శ్రీధరాయనమః, హృషీకేశాయ నమః, పద్మనాభాయ నమః, దామోదరాయ నమః, సంకర్షణాయ నమః వాసుదేవాయ నమః, ప్రద్యుమ్నాయ నమః, అనిరుద్ధాయనమః, పురుషోత్తమాయ నమః, అధోక్షజాయ నమః, నారసింహాయ నమః, అచ్యుతాయ నమః, జనార్ధనాయ నమః, ఉపేంద్రాయ నమః, హరయేనమః, శ్రీకృష్ణాయ నమః,

భూతోచ్చాటనం

శ్లో॥ ఉత్తిష్ఠంతు భూతపిశాచాః
యేతే భూమి భారకాః
ఏతేషా మవిరోధేన
బ్రహ్మకర్మ సమారభే॥

భూశుద్ధి

ఓం పృధివ్యాః మేరోః పృష్ఠఋషిః కూర్మోదేవతా సుతలం ఛందః ఆసనే వినియోగః ఓం అనంతాస నాయనమః

ప్రాణాయామము

ఓంభూః, ఓంభువః, ఓగ్ంసువః, ఓం మహః, ఓంతపః, ఓగ్ంసత్యం, ఓంతత్స వితుర్వరేణ్యాం భర్గోదేవస్య ధీమహి । ధియోయోనః ప్రచోద యాత్ । ఓమాపోజ్యోతీరసోమృతం బ్రహ్మభూర్భు వస్సువరోం॥

దేశకాలాది సంకీర్తనము

మమ, ఉపాత్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ముద్దిశ్య శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శివ శివ శంభోరాజ్ఞయా ప్రవర్తమానస్య ఆద్యబ్రహ్మణః, ద్వితీయ పరార్ధే శ్వేతవరాహకల్పే వైవస్వత మన్వన్తరే అష్టావింశ మహాయుగే కలియుగే, ప్రథమపాదే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే, మేరోర్దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్యేశాన్య ప్రదేశే కృష్ణా గోదావర్యోర్మధ్యదేశే స్వగృహే సమస్తదేవతా మాహేశ్వర సన్నిధౌ అస్మిన్వర్తమాన వ్యావహారిక చంద్రమానేన... సంవత్సరే... అయనేవర్ష ఋతౌ భాద్రపదమాసే శుక్లపక్షే చతుర్థ్యాం...వాసరే శుభనక్షత్రే శుభయోగే శుభకరణే ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ అస్మాకం సకుటుంబానాం క్షేమస్థైర్య విజయాయు రారోగ్యైశ్వర్యాభి వృద్ధ్యర్థం ధర్మార్థ కామోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం, పుత్రపౌత్రాభివృద్ధ్యర్థం, ఇష్టకామ్యార్థ సిద్ధ్యర్థం, సమస్త దురితోప శాంత్యర్థం, సమస్త మంగళా వాప్త్యర్థం, వర్షే వర్షే ప్రయుక్త వరసిద్ధి వినాయక దేవతా ముద్దిశ్య, వరసిద్ధి వినాయక దేవతా ప్రీత్యర్థం, కల్పోక్త ప్రకారేణ, వరసిద్ధి వినాయకస్య, యావచ్ఛక్తి, ధ్యానావాహనాది షోడశోపచారపూజాం కరిష్యే॥

కలశ పూజ

ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం గణాధిప పూజాంకరిష్యే। తదంగ కలశారాధనం కరిష్యే । కలశంచ భస్మానాగంధ పుష్పాక్షతై రభ్యర్చ్య ।

దేవతీర్థాద్యావాహనము

శ్లో॥ కలశస్య ముఖేవిష్ణుః
కంఠేరుద్ర స్సమాశ్రితః
మూలేత్రత స్థితోబ్రహ్మా
మధ్యేమాతృ గణాస్మృతాః॥
కుక్షౌతుసాగరా స్సర్వే
సప్తద్వీపా వసుంధరా
ఋగ్వేదోథ యజుర్వేద
స్సామవేదో హ్యథర్వణః॥
అంగైశ్చ సహితాస్సర్వే
కలశాంబు సమాశ్రితాః॥
గంగేచ యమునే కృష్ణే
గోదావరి సరస్వతి
నర్మదే సింధు కావేరి
జలేస్మిం త్సన్నిధింకురు॥

ఆయాంతు దేవపూజార్థం దురిత క్షయ కారకాః కలశోదకేన పూజా ద్రవ్యాణి దేవమాత్మానంచ సంప్రోక్ష్య॥

పూజా ప్రారంభము.

శ్లో॥ స్వామిన్, సర్వజగన్నాథ
యావత్పూజావసానగాః
తావత్త్వం ప్రీతిభావేన
బింబేస్మిన్ సన్నిధింకురు

1. ధ్యానం

శ్లో॥ ఏకదంతం శూర్ప కర్ణం
గజ వక్త్రం చతుర్భుజం
పాశాంకుశధరం దేవం
ధ్యాయేత్సిద్ధి వినాయకం॥
వరసిద్ధి వినాయకం ధ్యాయామి.

2. ఆవాహనం

శ్లో॥ అత్రాగచ్ఛ జగద్వంద్య
సురరాజార్చి తేశ్వర
అనాథ నాథ! సర్వజ్ఞ
గౌరీగర్భ సముద్భవ॥
వరసిద్ధి వినాయక మావాహయామి

3. స్వాగతాది దర్శనం

శ్లో॥ స్వాగతంతే దదామీశ
తప్త కాంచన సన్నిభ
చతుర్భుజ! మహాకాయ
సర్వాభరణ భూషిత॥
వరసిద్ధి వినాయకాయ! స్వాగతా
దీన్సమర్పయామి

4. ఆసనం

శ్లో॥ విచిత్ర రత్న ఖచితం
దివ్యాభరణ సంయుతం
స్వర్ణ సింహాసనం దేవ
గృహాణ సురపూజిత ॥

వరసిద్ధి వినాయకాయ, స్వర్ణ
సింహాసనం సమర్పయామి.

5. పాద్యం

శ్లో॥ సర్వతీర్థ సముద్భూతం
పాద్యం గంగాది సంయుతం
విఘ్నరాజ! గృహాణేదం
భగవన్భక్త వత్సల
వరసిద్ధి వినాయకాయ పాద్యం
సమర్పయామి

6. అర్ఘ్యం

శ్లో॥ అర్ఘ్యంచ ఫల సంయుక్తం
గంధ పుష్పాక్షతై ర్యుతం
గణాధ్యక్ష నమస్తేస్తు
గృహాణ కరుణానిధే ॥
వరసిద్ధి వినాయకాయ, అర్ఘ్యం
సమర్పయామి

7. ఆచమనీయకం

శ్లో॥ వినాయక నమస్తుభ్యం
త్రిదశేరభి వందిత!
గంగోదకేన శుద్ధేన
శీఘ్ర మాచమనం కురు॥
వరసిద్ధి వినాయకాయ, ఆచమ
నీయం సమర్పయామి.

8. మధుపర్కం

శ్లో॥ దధ్యాజ్యమధు సంయుక్తం
మధుపర్కం మయాహృతం
గృహాణ సర్వలోకేశ
గణనాథ నమోస్తుతే ॥
వరసిద్ధి వినాయకాయ, మధుపర్కం
సమర్పయామి

9. స్నానం

(1) పంచామృత స్నానం

శ్లో॥ పయోదధి ఘృతోపేతం
శర్కరా మధు సంయుతం
పంచామృత స్నానమిదం
గృహ్యతాం గణనాయక

వరసిద్ధి వినాయకాయ, పంచామృత స్నానం సమర్పయామి

(2) శుద్ధోదక స్నానం

శ్లో॥ గంగాది సర్వతీర్థేభ్య
శ్చాహృతై రమలై ర్జలైః
స్నానం కురుష్వ భగవన్
ఉమాపుత్ర! నమోస్తుతే।

వరసిద్ధి వినాయకాయ, శుద్ధోదక స్నానం సమర్పయామి

10. వస్త్రం

శ్లో॥ శుభవస్త్ర యుగ్మందేవ
దివ్యకాంచన సన్నిభం
శుభప్రద గృహాణత్వం
లంబోదర! హరాత్మజ!॥

వరసిద్ధి వినాయకాయ, వస్త్రయుగ్మం సమర్పయామి

11. యజ్ఞోపవీతం

శ్లో॥ రాజితం బ్రహ్మ సూత్రంచ
శుక్లాంబరధర ప్రియ
గృహాణదేవ సర్వజ్ఞ!
భక్తాభీష్ట ప్రదాయక॥

వరసిద్ధి వినాయకాయ, యజ్ఞోపవీతం సమర్పయామి

12. విభూతిః

శ్లో॥ అష్టైశ్వర్య ప్రదంభస్మ
పవిత్రం లోకపావనం
దదామి విఘ్న రాజత్వం
గృహాణ సురవందిత॥

వరసిద్ధి వినాయకాయ విభూతిం సమర్పయామి

13. గంధం

శ్లో॥ కస్తూరీ చందనోపేతం
కేసరేణ సమన్వితం
విలేపనం సురశ్రేష్ఠ
ప్రీత్యర్థ్యం ప్రతిగృహ్యతాం॥

వరసిద్ధి వినాయకాయ, శ్రీగంధం సమర్పయామి

14. అక్షతలు

శ్లో॥ రక్తాక్షతాంశ్చ దేవేశ
గృహాణ ద్విరదానన
లలాట ఫలకే చంద్ర
తస్యోపర్యవధార్యతాం॥

వరసిద్ధి వినాయకాయ, అక్షతాన్ సమర్పయామి

15. భూషణం

శ్లో॥ నానావిధాని దివ్యాని
నానారత్నో జ్జ్వలానిచ
భూషణాని గృహాణేశ
పార్వతీ ప్రియ నందన॥

వరసిద్ధి వినాయకాయ, ఆభరణాని సమర్పయామి

16. సింధూరం

శ్లో॥ ఉద్యద్భాస్కర సంకాశం
సంధ్యా వదరుణంప్రభో
వీరాలంకరణం దివ్యం
సింధూరం ప్రతిగృహ్యతాం॥

వరసిద్ధి వినాయకాయ, సింధూర భూషణం సమర్పయామి

17. మాల్యం

శ్లో॥ మాల్యాదీని సుగంధాని
మాలత్యా దీనివై ప్రభో
మయాహృతాని పుష్పాణి
ప్రతిగృహ్ణిష్వ శాంకర॥

వరసిద్ధి వినాయకాయ, పుష్పమాల్యాని సమర్పయామి

18. పుష్పాణి

శ్లో॥ కరవీరై ర్జాతికుసుమై
శ్చంపకై ర్వకులైశ్శుభైః
శతపత్రై శ్చకల్హారై
అర్చయే ద్గణనాయకం॥

అథాంగ పూజా

గణేశాయనమః పాదౌ పూజయామి
ఏకదంతాయనమః గుల్ఫౌ పూజయామి
శూర్పకర్ణాయనమః జానునీ పూజయామి
విఘ్నరాజాయనమః జజ్ఘే పూజయామి
అఖువాహనాయనమః ఊరూ పూజయామి
హేరమ్బాయనమః కటిం పూజయామి
లంబోదరాయనమః ఉదరం పూజయామి
గణనాథాయనమః నాభిం పూజయామి
గణేశాయనమః హృదయం పూజయామి
స్థూలకణ్ఠాయనమః కణ్ఠం పూజయామి
స్కన్దాగ్రజాయనమః స్కందౌ పూజయామి
పాశహస్తాయనమః హస్తౌ పూజయామి
గజవక్త్రాయనమః వక్త్రం పూజయామి
విఘ్న హన్త్రేనమః నేత్రే పూజయామి
శూర్పకర్ణాయనమః కర్ణౌ పూజయామి
ఫాలచంద్రాయనమః లలాటం పూజయామి
సర్వేశ్వరాయనమః శిరః పూజయామి
విఘ్న రాజాయనమః సర్వాణ్యంగాని పూజయామి

ఏకవింశతి పత్రపూజ

సుముఖాయనమః మాచీపత్రం
సమర్పయామి (మాచిపత్రి)
గణాధిపాయనమః బృహతీపత్రం
సమర్పయామి (బలురక్కసిలేకములగ)
ఉమాపుత్రాయనమః బిల్వపత్రం
సమర్పయామి (మారేడు)
గజాననాయనమః దూర్వాయుగ్మం
సమర్పయామి (గరికె)
హరసూనవే నమః దుత్తూరపత్రం
సమర్పయామి (ఉమ్మెత్త)
లంబోదరాయనమః బదరీపత్రం
సమర్పయామి (రేగు)
గుహాగ్రజాయనమః అపామార్గపత్రం
సమర్పయామి (ఉత్తరేణి)
గజకర్ణాయనమః దేవకాంచనపత్రం
సమర్పయామి (కోవిదారము)

ఏకదంతాయనమః చూతపత్రం
సమర్పయామి (మామిడి)
వికటాయనమః కరవీరపత్రం
సమర్పయామి (గన్నేరు)
భిన్నదంతాయనమః విష్ణుక్రాంతపత్రం
సమర్పయామి (విష్ణుకాంతము)
వటవేనమః దాడిమీపత్రం
సమర్పయామి (దానిమ్మాకు)
సర్వేశ్వరాయనమః దేవదారుపత్రం
సమర్పయామి (దేవదారు)
ఫాలచంద్రాయనమః మరువకపత్రం
సమర్పయామి (మరువం)
హేరమ్బాయనమః సిన్దువారపత్రం
సమర్పయామి (వావిలాకు)
శూర్పకర్ణాయనమః జాతీపత్రం
సమర్పయామి (జాజిఆకు)
సురాగ్రజాయనమః ధాతకీ పత్రం
సమర్పయామి (ఆరెపత్రి)
ఇభవక్త్రాయనమః శమీపత్రం
సమర్పయామి (జమ్మిపత్రి)
వినాయకాయనమః జంబూపత్రం
సమర్పయామి (నేరేడు)
సురసేవితాయనమః కపిత్థపత్రం
సమర్పయామి (వెలగ)
కపిలాయనమః అర్కపత్రం
సమర్పయామి (జిల్లేడాకు)
వరసిద్ధి వినాయకాయ ఏకవింశతి
పత్రాణి సమర్పయామి

అష్టోత్తర శతనామావళిః

ఓం గజాననాయనమః
గణాక్షాయనమః
విఘ్న రాజాయనమః
వినాయకాయనమః
ద్వైమాతురాయనమః
ద్విముఖాయనమః
ప్రముఖాయనమః
సుముఖాయనమః
కృతినేనమః
సుప్రదీపాయనమః
సుఖనిధయేనమః
సురాధ్యక్షాయనమః
సురారిఘ్నాయనమః
మహాగణపతియేనమః
మాన్యాయనమః
మహాకాలాయనమః
మహాబలాయనమః
హేరమ్బాయనమః
లమ్బజఠరాయనమః
హ్రస్వగ్రీవాయనమః
మహోదరాయనమః
మదోత్కటాయనమః
మహావీరాయనమః
మన్త్రిణేనమః
మఙ్గళస్వరాయనమః
ప్రమదాయనమః
ప్రథమాయనమః
ప్రాజ్ఞాయనమః

ఓం విఘ్నకర్త్రేనమః
విఘ్నహన్త్రేనమః
విశ్వనేత్రేనమః
విరాట్పతయేనమః
శ్రీపతయేనమః
వాక్పతయేనమః
శృంగారిణేనమః
ఆశ్రితవత్సలాయానమః
శివప్రియానమః
శీఘ్రకారిణేనమః
శాశ్వతాయనమః
బలాయనమః
బలోత్థితాయనమః
భవాత్మజాయనమః
పురాణపురుషాయనమః
పూష్ణేనమః
పుష్కరోత్క్షిప్తవారిణేనమః
అగ్రగణ్యాయనమః
అగ్రపూజ్యాయనమః
అగ్రగామినేనమః
మన్త్రకృతేనమః
చామీకరప్రభాయనమః
సర్వాస్మైనమః
సర్వోపాస్యాయనమః
సర్వకర్త్రేనమః
సర్వనేత్రేనమః
సర్వసిద్ధిప్రదాయనమః
సర్వసిద్ధయేనమః
పఞ్చహస్తాయనమః

ఓం పార్వతీనన్దనాయనమః
ప్రభవేనమః
కుమారగురువేనమః
అక్షోభ్యాయనమః
కుఞ్జరాసురభఞ్జనాయనమః
ప్రమోదాయనమః
మోదకప్రియాయ నమః
కాన్తిమతేనమః
ధృమతేనమః
తికామినేనమః
కపిత్థపనసప్రియాయనమః
బ్రహ్మచారిణే నమః
బ్రహ్మరూపిణే నమః
బ్రహ్మవిద్యాదిదానభువేనమః
జిష్ణవే నమః
విష్ణుప్రియాయ నమః
భక్త జీవితాయ నమః
జితమన్మథాయ నమః
ఐశ్వర్యకారణాయ నమః
జ్యాయసే నమః
యక్షకిన్నర సేవితాయనమః
గంగాసుతాయనమః
గణాధీశాయనమః
గమ్భీరనినదాయనమః
వటవేనమః
అభీష్టవరదాయనమః
జ్యోతిషేనమః
భక్త నిధయేనమః
భావగమ్యాయనమః
మఙ్గళప్రదాయనమః
అవ్యక్తాయనమః

అపాకృతపరాక్రమాయ
సత్యధర్మిణేనమః
సఖ్యేనమః
సరసాంబునిధయేనమః
మహేశాయనమః
దివ్యాంగాయనమః
మణికింకిణీమేఖలాయనమః
సమస్త దేవతామూర్తయేనమః
సహిష్ణవేనమః
సతోత్థితాయనమః
విఘాతకారణేనమః
విశ్వగ్దృశేనమః
విశ్వరక్షాకృతేనమః
కల్యాణగురవేనమః
ఉన్మత్తవేషాయనమః
అపారపరాక్రమాయనమః
సమస్తజగదాధారాయనమః
సర్వైశ్వర్యప్రదాయనమః
అక్రాన్తచిదచిత్ప్రభవేనమః
శ్రీవిఘ్నేశ్వరాయనమః
వరసిద్ధి వినాయకాయ, అష్టోత్తర శత నామపూజాం సమర్పయామి.

బిల్వం

శ్లో॥ త్రిదళం త్రిగుణాకారం
త్రినేత్రంచ త్రియాయుషం
త్రిజన్మ పాప సంహారం
ఏకబిల్వం శివార్పణం॥
వరసిద్ధి వినాయకాయ,బిల్వపత్రం సమర్పయామి

ధూపం

శ్లో॥ దశాంగం గుగ్గులోపేతం
సుగంధం సుమనోహరం
గృహాణ సర్వదేవేశ
ఉమాపుత్ర! నమోస్తుతే॥
వరసిద్ధి వినాయకాయ, ధూపమాఘ్రాపయామి

దీపం

శ్లో॥ సర్వజ్ఞ! సర్వలోకేశ
త్రైలోక్య తిమిరాపహ
గృహాణ మంగళం దీపం
రుద్రప్రియ నమోస్తుతే॥
వరసిద్ధి వినాయకాయ, దీపందర్శయామి

నైవేద్యం

శ్లో॥ బీజపూరామ్ర పనస
ఖర్జూర కదళీఫలం
నారికేళ ఫలం దివ్యం
గృహ్యతాం జగతఃపతే॥
శ్లో॥ ఏకవింశతి సంఖ్యాకా
న్మోదకాన్, ఘృతాపాచితాన్
అన్యాని భక్ష్య భోజ్యాని
చోష్య లేహ్యాది కానిచ॥
శ్లో॥ మయాదత్తాని సంగృహ్య
నైవేద్యం విఘ్న నాయకా
ఈప్సితం మేవరం దేహి
పవిత్రంచ పరాంగతిం॥
వరసిద్ధి వినాయకాయ, భక్ష్యభోజ్య లేహ్యచోష్యాది, మహానైవేద్యం సమర్పయామి

పానీయం

శ్లో॥ మహాస్వాద్యమిదం దివ్యం
పానీయంతే నివేదితం
మయాభక్త్యా శివాపుత్ర
గృహాణ గణనాయక ॥

వరసిద్ధి వినాయకాయ, మధ్యే మధ్యే ఉదకం సమర్పయామి. ఉత్తరా పోశనం సమర్పయామి.

కరోద్వర్తనం

శ్లో॥ మలయాచల సంభూతం
పుష్కరేణ సుమిశ్రితం
కరోద్వర్తనం తీర్థం
గృహ్యతాం గణనాయక॥

వరసిద్ధి వినాయకాయ, హస్త ప్రక్షాళ నార్థ ముదకం సమర్పయామి.

తాంబూలం

శ్లో॥ పూగీఫల సమాయుక్తం
నగవల్లీ దళైర్యుతం
ముక్తాచూర్ణ సమాయుక్తం
తాంబూలం ప్రతిగృహ్యతాం॥

వరసిద్ధి వినాయకాయ, తాంబూలం సమర్పయామి

నీరాజనం

శ్లో॥ చంద్రాదిత్యౌ గణేశాన
విద్యుదగ్ని స్త థైవచ
త్వమేవ సర్వతేజాంసి
అర్తికా ప్రతిగృహ్యతాం॥

వరసిద్ధి వినాయకాయ, కర్పూర నీరాజనం దర్శయామి.

దూర్వాయుగ్మపూజ

గణాధి పాయనమః
దూర్వాయుగ్మం పూజయామి
ఉమాపుత్రాయనమః
దూర్వాయుగ్మం పూజయామి
అఖువాహనాయనమః
దూర్వాయుగ్మం పూజయామి
ఈశపుత్రాయనమః
దూర్వాయుగ్మం పూజయామి
వినాయకాయనమః
దూర్వాయుగ్మం పూజయామి
సర్వసిద్ధి ప్రదాయనమః
దూర్వాయుగ్మం పూజయామి
ఏకదంతాయనమః
దూర్వాయుగ్మం పూజయామి
ఇభవక్త్రాయనమః
దూర్వాయుగ్మం పూజయామి
మూషక వాహనాయనమః
దూర్వాయుగ్మం పూజయామి
కుమార గురువేనమః
దూర్వాయుగ్మం పూజయామి

సువర్ణ మంత్రపుష్పం

శ్లో॥ వినాయకేశ పుత్రస్త్వం
గణరాజ సురోత్తమ
దేహిమే సకలాన్కాగాన్
త్వాంవందే సతతం ధ్రువం॥

వరసిద్ధి వినాయకాయ, సువర్ణ మంత్ర పుష్పం సమర్పయామి

ప్రదక్షిణం

శ్లో॥ విఘ్నేశ్వర! విశాలాక్ష!
సర్వాభీష్ట ఫలప్రద,
ప్రదక్షిణం కరోమిత్వాం
సర్వాన్కామాన్ ప్రయచ్ఛమే
యానికానిచ పాపాని
జన్మాంతర కృతానిచ
తాని తాని ప్రణశ్యంతి
ప్రదక్షిణ పదే పదే॥

వరసిద్ధి వినాయకాయ, ప్రదక్షిణం సమర్పయామి.

నమస్కారః

శ్లో॥ యంబ్రహ్మ వేదాన్తవిదో వదన్తి
వరం ప్రధానం పురుషం తథాన్యే
విశ్వోద్గతేః కారణ మీశ్వరంవా!
తస్మైనమో విఘ్న వినాయకాయ

శ్లో॥ వినాయక నమస్తుభ్యం
సతతం మోదక ప్రియ
నిర్విఘ్నం కురుమే దేవ
సర్వకార్యాణి సర్వదా॥

శ్లో॥ నమస్తే విఘ్నసంహర్త్రే
నమో భక్తేప్సితప్రద
నమస్తే దేవదేవాయ
నమస్తే గణనాయక ॥

వరసిద్ధివినాయకాయ, నమస్కారాన్సమర్పయామి

శ్లో॥ యస్యస్మృత్యాచ నామోక్త్యా
తపః పూజా క్రియాదిషు
న్యూనం సంపూర్ణతాంయాతి
సద్యోవందే గణాధిపం
మంత్రహీనం క్రియాహీనం
భక్తిహీనం గణాధిప
యత్పూజితం మయాదేవ
పరిపూర్ణం తదస్తుతే॥

అనయా ధ్యానావాహనాది పూజయా, భగవాన్సర్వాత్మకః గణాధిపతిస్సుప్రీత స్సుప్రసన్నో వరదోభవతు॥ మమ ఇష్టకామ్యార్థ సిద్ధిరస్త్వితి భవంతో బ్రువంతు, మమ ఇష్ట కామ్యార్థఫలసిద్ధిరస్తు!

వాయనదానం

(బ్రాహ్మణునికి వాయుదానం)

శ్లో॥ దశానాం మోదకానాంచ
ఫలదక్షిణయా యుతం
విప్రాయ తవతుష్ట్యర్థం
వాయనం ప్రదదామ్యహం॥

ప్రతిగ్రహామంత్రః

(బ్రాహ్మణుడు చెప్పును)

శ్లో॥ గణేశః ప్రతిగృహ్ణాతు
గణేశోవై దదాతిచ
గణేశ స్తారకో ద్వాభ్యాం
గణేశాయ నమో నమః॥

ఉద్వాసన మంత్రము

। యజ్ఞేన యజ్ఞమయజంత దేవాస్తాని ధర్మాణి ప్రథమాన్యాసన్, తేహనాకంమహిమానస్సచంతే,యత్ర పూర్వేసాధ్యాస్సంతిదేవాః॥

ప్రతిమాదానం

శ్లో॥ వినాయకస్య ప్రతిమాం
వస్త్రయుగ్మ సమన్వితాం
తుభ్యం దాస్యామి విప్రేంద్ర
యథోక్త ఫలదోభవః॥

విఘ్నేశ్వరుని మంగళ హారతి

శ్రీశంభు తనయునకు సిద్ధి గణనాథునకు వాసిగల దేవతా వందితునకు। నాసరసవిద్యలకు నాది గురువై నట్టి। భూసురోత్తమ లోక పూజితునకు॥ జయమంగళం నిత్యశుభమంగళం॥౧॥ పార్వతీ పుత్రునకు భవ్య చారిత్రునకు। నిర్వాణపద్మ దళ నేత్రునకును । గీర్వాణ స్తోత్రునకుఁ గీర్తి సంపాత్రునకుఁ బర్వమున దేవ గణపతికి నిపుడు॥ జ ॥౨॥ అంబికా తనయునకు వలగొప్ప వేల్పునకు లంబోదరాధీశ లక్షణునకు। కుంభినీ విద్యలకు గురువైన స్వామికిని । బరమబుద్ధిచ్చు గణపతికి నిపుడు ॥జయ ॥౩॥ నేరేడు మారేడు నెలవంక మామిడి దూర్వార చంగల్వ ఉత్తరేణు। వేరు వేరుగ దెచ్చి వేడ్కతో। బూజింతుఁ బర్వమున దేవ గణపతికి నిపుడు॥ జయ ॥౪॥ ఏక దంతంబును నెల్ల గజవదనంబు రాకైన తుండంబు రమణ గలిగి । జోకైన మూషకము సురభి నెక్కాడుచును। మాకు బుద్ధిచ్చు గణపతికి నిపుడు ॥ జయ ॥౫॥ వెండిపళ్ళెములోన వెల లేని ముత్యాలు పొందుగా నీలాలు బోసికలియ। మెండైన హారములు మెడనిండ ధరియించి దండిగానీకిత్తు ధవళారతి॥ జయ ॥౬॥ సుచిరమున భాద్రపద, శుద్ధ చవితియందుఁ। బొసగ సజ్జనులచే బూజగొనుచు। శశిఁజూడ రాదనుచుఁ జేపట్టి నొక వ్రతము। పసవెలయు దేవగణపతికి నిపుడు॥ జయ ॥౭॥ పానకం వడపప్పు పనసమామిడిపండ్లు । దానిమ్మ, ఖర్జూర ద్రాక్షపండ్లు । తేనె యరటిపండ్లు తెప్పలుగఁ దెప్పించి పర్వమున వెలయు గణపతికినిపుడు॥ జయ ॥౮॥ ఎలుక వాహనమెక్కి యెంత వేడుకతోను । మరచి మరువక నున్న మానసమున। తెలుపు దంతముఁ గ్రింద వలి బొజ్జ కదలకను

బలుకు లోనే పల్కు పరమేశుకు జయ ॥౯॥ మంగళం మంగళం మార్తాండ తేజునకుమంగళం సర్వజ్ఞమండితునకు। మంగళం త్రైలోక్య మార్గ సంచారునకు మంగళం దేవ గణపతికి నిపుడు ॥ జయ ॥౧౦॥

శ్యమంతకోపాఖ్యానము

యదువంశమునందు సత్రాజిత్తు, ప్రసేనుడు అను సోదరులుండిరి. వారు నిఘ్నుని కుమారులు. సత్రాజిత్తునకు సూర్యభగవానుడు మిత్రుడు. ఒకనాడు సత్రాజిత్తు సూర్యభగవానుని స్తుతించెను. తదేక మనస్కుడై సత్రాజిత్తు చేసిన స్తుతికి ప్రసన్నుడై సూర్యభగవానుడు అతనికి ప్రత్యక్షమయ్యెను. అంతట సత్రిజిత్తు సూర్యునకు ప్రణామములు చేసి స్తుతించెను. ప్రసన్నుడైన సూర్యుడు వరమునుకోరుకొనమనెను. అంతట సత్రాజిత్తు సూర్యునినుండి "శ్యమంతకమణి"ని కోరెను. అదివిని సూర్య భగవానుడు శ్యమంతకమణిని తన కంఠమునుండి తీసి సత్రాజిత్తునకు ఇచ్చెను. ఆ సమయమున సూర్యుడు సత్రాజిత్తుతో ఇట్లుపలికెను. ఆ దివ్యమణిని పవిత్రుడై ధరించినచో, ప్రతి దినమూ మణి ఎనిమిది బారువుల బంగారము ననుగ్రహించును. ఆ మణియున్న దేశమున అనావృష్టి, ఈతిబాధలు, అగ్ని, వాయు, విషక్రిములచే ఉపద్రవములు, దుర్భిక్షము మొదలగునవి వుండవు. కాని, అశుచియై ధరించినచో నది ధరించినవానిని చంపును. ఈ విషయములను తెలిసికొని, సత్రిజిత్తు సూర్యునినుండి మణిని గ్రహించి, ధరించి, పురవీధులలో నడచివచ్చు చుండగా చూచిన పౌరులు, దాని కాంతికి భ్రమసి, సూర్యభగవానుడే శ్రీకృష్ణదర్శనమునకై వచ్చుచున్నాడని భావించి, ఆ విషయము శ్రీకృష్ణునకు నివేదించిరి. శ్రీ కృష్ణుడు అట్టి రత్నము ప్రభువువద్ద ఉన్నచో దేశాభివృద్ధికి, ప్రజాక్షేమమునకు ఉపయోగపడునని అ మణిని ప్రభువైన ఉగ్రసేనునికి ఇప్పింప సంకల్పించెను.

అది తెలిసి సత్రాజిత్తు ఆ దివ్యమణిని తన తమ్ముడైన ప్రసేనున కిచ్చెను. ప్రసేనుడు ఆ మణిని ధరించి వేటకై అరణ్యమునకు వెళ్ళెను. కొంత సమయమునకు శరీర శోధన కారణముగ ప్రసేనుడు అశౌచ మును పొందెను. అకారణముచే ప్రసేనుడు సింహము చేతిలో

మరణించెను. ఆ సింహమును జాంబవంతుడను భల్లూకము సంహరించి ఆ మణిని తీసుకొని పోయి దానిని గుహలో ఊయలలో నున్న తన కుమారునకు ఆట వస్తువుగా ఇచ్చెను. ఆ పిల్లవాని పేరు సుకుమారుడు.

ప్రసేనుడు అరణ్యములోనికి వేటకై వెళ్ళినపుడు శ్రీకృష్ణుడుకూడా వెంట వెళ్లెను. ఆనాడు భాద్రపద శుక్లపక్ష చవితి. ప్రదోష వేళలో ప్రసేనుడు సంహరింపబడెను. వానికై వెదకుచూ శ్రీకృష్ణుడు తలెత్తి చూడగా ఆకాశమున శుక్లపక్ష చవితినాటి చంద్రబింబము కనపడెను. చీకట్లు బాగుగా ముసురుకున్న కారణముచే శ్రీకృష్ణుడు తన మందిరము నకు తిరిగి వచ్చెను. దానికి పూర్వము, దేశ ప్రయోజనముకొరకై, ఆ మణిని శ్రీకృష్ణుడు కోరిన కారణముచేత, అతడే ప్రసేనుని చంపి మణినపహరించెనని సత్రాజిత్తు, పౌరులు భావించిరి. అంతట ఆ అపవాదును బాపుకొనుటకై, శ్రీకృష్ణుడు మరునాడు, అడవిలో శోధింపగా, ఎముకలు, చిరిగిన బట్టలు, తెగిపడిన ఆభరణములు కనబడెను. దానిచే ప్రసేనుని గుర్రమును ఏదో క్రూరమృగము చంపి ఉండునని కృష్ణుడు భావించెను. అచ్చట గుర్రపు పాదముద్రలు ఆగిపోయి, ఒక సింహపు పాదముద్రలు కనబడెను. శ్యమంతకమణి మాత్రము దొరకలేదు. కాని కృష్ణుని వెంటవచ్చిన సత్రాజిత్తు సన్నిహితులు, కృష్ణుడే ముందటిరోజు ప్రసేనుని సంహరించి, శ్యమంతకమణిని అపహరించెననియు, రాత్రివేళ సింహము ప్రసేనుని, అతని గుర్రమును తిని యుండునని నిష్టూరముగా పలికిరి. ఈ అపవాదు నుండి తప్పించుకొనుటకై శ్రీ కృష్ణుడు మరింత ప్రయత్నము ప్రారంభించెను.

కొంత దూరము వెళ్ళగా అచట సింహపు కళేబరము కనబడెను. అచ్చటనుండి భల్లూకపు పాదముద్రలు కనబడెను. వాని ననుసరించి వెళ్ళి ఒక గుహలోనికి ప్రవేశించెను. అచ్చట యవ్వనమునందున్న ఒక యింతి ఊయలలో పరున్న బాలుని ఊపుచుండెను. ఊయలపై ఆటవస్తువుగా శ్యమంతకమణి కట్టబడి ఉండెను. ఊయల ఊపుచున్న ఆ లలనయే జాంబవతి. ఆమె కృష్ణుని చూచి ఆయన సౌందర్యమునకు

వశపడి, బహుశః ఆయన శ్యమంతకమణికై వచ్చెనని భావించి, గట్టిగా మాట్లాడినచో తన తండ్రి జాంబవంతుడు వచ్చి, శ్రీకృష్ణునకేమైనా ఆపద కల్పించునేమోనని భీతిచెంది, పాటపాడుచున్న దానివలె ఆ శ్యమంతకమణి వచ్చిన విధమునిట్లు చెప్పెను

శ్లో॥ సింహః ప్రసేనమవధీః
సింహో జాంబవతాహతః
సుకుమారక మారోధీః
తవ హ్యేష శ్యమంతకః

తా॥ ప్రసేనుని వధించిన సింహమును జాంబవంతుడు వధించి, శ్యమంతకమణిని తెచ్చెను. ఓ సుకుమారుడా! ఈ మణి నీకే ఏడవకుము.

అంతలో లోపల నిద్రించుచున్న జాంబవంతుడు లేచి వచ్చి, శ్యమంతకమణి కొరకై శ్రీ కృష్ణుడు వచ్చెనని శంకించి, ద్వంద యుద్ధమునకు తలపడెను. ఆ కృష్ణుడే రామావతారకాలమున జాంబవంతునికి చిరంజీవిగా వరమిచ్చెను. ఆ కాలమున జాంబవంతునకు రాముని ఆలింగనమొనర్చుకొనవలెనని కోర్కె యుండెడిది. కాని కృష్ణుడు ఆ కోర్కెనిప్పుడు తీర్చుటకై, జాంబవంతునితో ఇరవైయొక్క (21) రోజులపాటు యుద్ధమొనర్చెను. క్రమముగా జాంబవంతుని బలము తగ్గి కృష్ణుడే రాముడని తెలిసికొని ఆయన పాదములపై పడి ప్రార్థించి శ్యమంతకమణిని, తన కుమార్తె అయిన జాంబవతిని శ్రీకృష్ణునికిచ్చి సాగనంపెను.

ద్వారకానగర పౌరులకు ఈ సత్యము తెలిపి, శ్రీ కృష్ణుడు శ్యమంతకమణిని సత్రాజిత్తునకిచ్చివేసెను. అప్పుడు సత్రాజిత్తు తన తప్పు తెలిసికొని శ్రీ కృష్ణుని క్షమింపమని ప్రార్థించి, తన కన్యారత్నమైన సత్యభామను మణిరత్నమైన శ్యమంతకమణిని, గోపాలరత్నమైన శ్రీ కృష్ణునకు సమర్పించెను. కృష్ణుడు భూదేవి అవతారమైన సత్యభామను గ్రహించి శ్యమంతకమణిని సత్రాజిత్తునకే ఇచ్చివేసెను.

ఈలోగా పాండవులు, కుంతీదేవి, లక్క ఇంటిలో కాలి మరణించినారని వార్త వచ్చెను. శ్రీ కృష్ణునకు, వారు సజీవులై వున్నారని

తెలిసినప్పటికీ, కుటుంబపెద్ద అయిన ధృతరాష్ట్రుని అనునఇంచుట, లౌకిక మర్యాదగా భావించి, హస్తినాపురమునకు వెళ్ళెను. యాదవుల యందే శత ధన్వుడు, కృతవర్మ, అక్రూరుడను ముగ్గురు ప్రముఖు లుండెడివారు సత్యభామను శ్రీ కృష్ణునకిచ్చి పరిణయము చేయుటకు పూర్వము, వీరు ముగ్గురు అమెను తమకిచ్చి వివాహము చేయమని సత్రాజిత్తునడిగిరి. వారిలో ఒకరికి సత్యభామనిత్తునని సత్రాజిత్తు వాగ్దానమొనర్చెను. కాని అనుకోని పై పరిణామములలో సత్యభామను శ్రీ కృష్ణునకిచ్చి వివాహమొనర్చెను. దానిచే కక్ష పెంచుకొనిన ఈ ముగ్గురు, ఏకమై, కృష్ణుడు లేని సమయమెరిగి, సత్రాజిత్తును సంహరించి శ్యమంతకమణిని అపహరింపమని శతధన్వుని ప్రేరేపింపగా, అతడట్లే చేసి, ఆ మణిని అక్రూరునివద్ద వదలి పారిపోయెను. ఇది తెలిసి శ్రీ కృష్ణుడు హస్తినాపురమునుండి వచ్చి, సత్యభామను ఓదార్చి శతధన్వుని సంహరించుటకై బలరామునితో కలసి, రథములో బయలుదేరెను. గుఱ్ఱముపై పారిపోవుచున్న శతధన్వుడు, అది అలసి పడిపోగా, దానిని వదలి పరుగిడుచుండెను. అంతట కృష్ణుడు, బలరాముని రథమందుండమని, తాను దిగి శతధన్వుని వెంబడించి, పట్టి, ద్వంద యుద్ధములో అతనిని సంహరించి ఒడలంతయు వెదుకగా, మణి దొరకదయ్యె అంతట కృష్ణుడు తిరిగి వచ్చి బలరామునకా విషయము తెలుపగా, అతడు, కృష్ణునితో, నీవు బాల్యమునుండియు చోరుడవు, ఇప్పుడు ఆ మణిని నేనడిగెదనని శంకించి, దానిని దాచివైచి నీవిట్లు చెప్పుచున్నావని శ్రీ కృష్ణుని నిందించి, నీతో కలసి యుండనని, విదేహ రాజ్యమునకు వెడలి పోయెను.

బాహ్యశౌచము లేక మణిని ధరించి ప్రసేనుడు మరణించెను. అంతః శౌచము లేక (శ్రీ కృష్ణుని అనుమానించుటచే) సత్రాజిత్తు మరణించెను. పరమ భక్తుడైనప్పటికినీ, తాత్కాలికముగా భగవద్విరోధ భావము నొందిన అక్రూరుడు మనఃశ్శాంతికై తీర్థయాత్రచేయుచూ కాశీ పట్టణ మును చేరెను. అచ్చటికి పోగానే మనఃశ్శాంతిని పొంది శ్యమంతకమణి వలన ప్రతిదినము వచ్చు బంగారమును దైవకార్యములకుపయో గించెను. అక్రూరుడు బాహ్యాభ్యంతర శౌచమును పొంది యుండుటచే

అచ్చట అతివృష్టి, అనావృష్టి, రోగబాధలు లేక ప్రశాంతముగానుండెను.

ఇచ్చట శ్రీ కృష్ణుడు బలరామునిచే నిందపడి ఒక్కడే తిరిగి ద్వారకా నగరమును చేరెను. ఈ మణి విషయమై తమ దండ్రులకు కీర్తి కలుగరాదని శ్రీ కృష్ణుడు ఏదో మాయచేసెనని, జాంబవతి, సత్యభామలు అనుమానించిరి. శ్రీ కృష్ణుడు ఈ అపనిందలకు కారణమేమాయని ఆలోచించుచుండగా, నారదుడేతెంచి భాద్రపద శుక్ల చవితి నాటిరాత్రి ప్రసేనునితో అడవికి వెళ్ళినపుడు, చంద్రుని చూచుటయే కారణమని, తద్విశేషమును ఇట్లు చెప్పెను.

శశివర్ణుడను పేరుగల మహాగణపతి, అన్నిలోకములలో విహరించుచూ ఒకనాడు చంద్రలోకమును చేరెను. బాహ్యమున వినాయకుడు మరగుజ్జు, లంబోదరుడూ ఐనప్పటికీ, హృదయమున మిక్కిలి కారుణ్యమూర్తి కానీ, చంద్రుడు పైకి అందగాడైనప్పటికీ, కవులచే వర్ణింపబడినప్పటికీ, నడవడియందు దోషములున్నవాడు అట్టిచంద్రుడు వినాయకుని చూచి వికటముగా నవ్వెను. అప్పుడు చంద్రుని అహంకారమును తగ్గించుటకై, వినాయకుడు, ఎవ్వరేని చంద్రుని చూచినచో అపనిందలు పొందెదరని శపించెను. దానిచే జనులెవ్వరూ చంద్రుని చూడరైరి. దానితో కుంగిన వాడై చంద్రుడు తాను జన్మించిన క్షీరసాగరములోనికి వెళ్ళిపోయెను.

చంద్రకాంతి లేమిచే ఓషధులు ఫలించుట మానెను. ప్రజలకు ఆహ్లాదము కరువాయెను. దీనిచే దయతలచి, దేవతలు, ఋషులు, బ్రహ్మగారివద్దకు పోయి, నివారణోపాయమునర్థించిరి. అంతట బ్రహ్మ భాద్రపద శుక్ల చవితినాడు నక్తవ్రత మొనరింపవలెననీ, (పగటి ఉపవాసము) విఘ్నేశ్వరుని పూజించి, మోదకములు (ఉండ్రాళ్ళు), పండ్లు, కుడుములు, ప్రత్యేకించి దోసపండు నివేదన మొనరింపవలెనని. సూచించెను. అప్పుడు చంద్రుడుకూడా ఆవ్రతమొనర్చి వినాయకుని అనుగ్రహమును పొందెను. అంతట వినాయకుడు, ఒక్క తన అవతార దినమైన భాద్రపద శుక్ల చవితినాటి రాత్రి తప్ప మిగిలిన రోజులలో చంద్రుని చూచిననూ ఎట్టి నిందలూ కలుగవని శాపావకాశ మిచ్చెను.

అంతట భాద్రపదశుక్ల చవితినాటి చంద్రదర్శనముచే తనకు కలిగిన

నిందలను పోగొట్టుకొనుటకై నారదుని సలహా మేరకు శ్రీ కృష్ణుడు వినాయక వ్రత మాచరించెను. వెంటనే వినాయకుడు ప్రత్యక్షమై శ్రీ కృష్ణునికి వచ్చిన అపనిందలు తొలగిపోవునని మంగళవాక్కులు పలికెను. అంతట శ్రీ కృష్ణుడు తాను సమర్థతతో ఇంత కష్టపడితినిగాని, సామాన్యులకది ఎట్లు సాధ్యమగుననీ, కాన లోకమంతటినీ అనుగ్రహింపమని కోరెను.

భాద్రపద శుక్ల చవితినాడు తనను పూజించి, శ్యమంతకోపాఖ్యానమును వినినవారికి చంద్రుని చూచిననూ అపనిందలు కలుగవని వినాయకుడు వరమిచ్చెను.

ద్వారకా నగరమునందు కలిగిన క్షామనివారణకు మహాభక్తుడైన అక్రూరుని రాక అవసరమని భావించి, శ్రీ కృష్ణుడు అక్రూరునకు కబురు పంపెను. పరమ భక్తుడైన అక్రూరుడు ద్వారకా నగరమునకు వచ్చుటచే, అందరికీ శ్యమంతకమణి వృత్తాంతము తెలిసి శ్రీ కృష్ణునిపై వచ్చిన అపనిందలు తొలగిపోయినవి. లోపల, బయట శౌచముకల అక్రూరునివద్ద శ్యమంతకమణి శుభపరంపరలిచ్చుచూ నుండెను.

కావున ఈ వ్రత సమయమందు జాంబవతి ఊయల ఊపుచూ చెప్పిన శ్లోకము అందరూ తప్పక పఠింపవలెను.

సుకుమారక మారోధీః అనగా ఆ సుకుమారుడు మనమే. తవః హ్యేషా శ్యమంతకః అనగా ఇప్పుడు గోపాలరత్నము, గణేశరత్నముకూడా మనవై వారి అనుగ్రహముచే ఎల్లరూ ఆయురారోగ్య ఐశ్వర్యములను పొందెదరు.

"మంగళం మహత్"

Shree Maha Ganapati

Shree Chintamani

Shree Varada Vinayak

Ashta Vinayaka Darshan

Shree Siddhi Vinayak

Shree Moreshwar

Shree Vighneshwar

Shree Girijatmak

Shree Ballaleshwar

మోహన్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, కాకినాడ. ఫోన్ : 2361419